

## మిథునం

మృగశిర 3,4 ఆరుద్ర, పునర్వసు 1,2,3 పాదాలు
**ఆదాయం: 2 వ్యయం: 11**
**రాజపూజ్యం: 2 అవమానం: 4**

**చైత్రం:** అన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. అందరి సహకారంతో పనులు పూర్తవుతాయి. కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. ఉన్నతాధికారులతో స్నేహభావంతో మెలగండి. వ్యాపారులకు భాగస్వాముల వల్ల ఇబ్బందులు.

**వైశాఖం:** ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. అనవసరమైన ఖర్చులను తగ్గించుకోవాలి. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. ఒత్తిళ్లు ఎక్కువవుతాయి. సహోద్యోగుల సహకారం లభిస్తుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

**జ్యేష్ఠం:** గత నెలతో పోలిస్తే అనుకూలంగా ఉంటుంది. పని విధానంలో మార్పులు అవసరం. రావలసిన డబ్బు ఆలస్యంగా చేతికి అందుతుంది. వృథా కాలయాపన చేస్తారు. వాహనాల మూలంగా డబ్బు ఖర్చు. బంధువులతో కొన్ని పనులు నెరవేరుతాయి.

**ఆషాఢం:** ఎంచుకున్న పనులు సకాలంలో పూర్తి చేయడానికి ప్రయత్నిస్తారు. ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో పూర్తిచేస్తారు. కుటుంబంతో సంతోషంగా ఉంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. ఆదాయంలో హెచ్చుతగ్గులు ఉంటాయి.

**అధిక-నిజ శ్రావణం:** కుటుంబసభ్యుల సహకారం అందుతుంది. నలుగురిలో గుర్తింపు లభిస్తుంది. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. విందు, వినోదాలకు హాజరవుతారు. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది.

**భాద్రపదం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువుల రాకతో ఖర్చులు పెరుగవచ్చు. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. వ్యాపార విస్తరణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఉద్యోగులకు పని పెరిగినా, అధికారుల ఆదరణ లభిస్తుంది.

**ఆశ్వయుజం:** ప్రతికూల ఫలితాలు ఉంటాయి. పనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి. అనవసర ఖర్చుల కారణంగా డబ్బుకు ఇబ్బంది ఏర్పడుతుంది. ఒప్పందాల విషయంలో ఏమరుపాటు తగదు.

**కార్తికం:** నెల ప్రారంభంలో ఇబ్బందులున్నా క్రమేపీ అనుకూలంగా మారుతుంది. అవసరానికి డబ్బు అందుతుంది. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మార్గశిరం:** ఆర్థిక పురోగతి సంతృప్తికరంగా ఉంటుంది. కొత్త పరిచయాలతో పనులు నెరవేరుతాయి. పిల్లల చదువులు, విదేశీ ప్రయాణాల విషయంలో అనుకూల ఫలితాలు రావచ్చు. అధికారుల మెప్పు పొందుతారు.

**పుష్యం:** నలుగురిలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. పిల్లల చదువు ఆశాజనకంగా ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. పనివారితో కలహ సూచన. భూ, వాహన లావాదేవీల్లో జాగ్రత్త అవసరం.

**మాఘం:** మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి. గృహోపకరణాలు కొనుగోలు చేయవచ్చు. వృథా ఖర్చుల కారణంగా సర్దుబాట్లు అవసరం అవుతాయి. కొత్త వ్యక్తులతో జాగ్రత్త అవసరం.

**ఫాల్గుణం:** ఆహార నియమాలు పాటించాలి. ఆదాయంలో హెచ్చుతగ్గులు ఉంటాయి. వృత్తివ్యాపారాల్లో లాభాలున్నా ఆశించిన స్థాయిలో ఉండకపోవచ్చు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే కోరుకున్న ఫలితం సిద్ధిస్తుంది.

* గురువు, శని, రాహు, కేతు గ్రహాల ప్రీత్యర్థం జప, క్షీర తర్పణ, హోమ, దానాదులు చేయండి. దుర్గాదేవి ఆరాధన వల్ల రాహువు అనుగ్రహం పొందవచ్చు. తరచూ ఆదివారాలు అమ్మవారి ఆలయాన్ని సందర్శించండి. శనివారం ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లండి



## కర్కాటకం

పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష
**ఆదాయం: 11 వ్యయం: 8**
**రాజపూజ్యం: 5 అవమానం: 4**

**చైత్రం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఓపిక, శ్రద్ధతో చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఆర్థికంగా పురోగతి ఉంటుంది. అనవసరమైన విషయాలను స్నేహితులతో చర్చించకుండా ఉండటం మంచిది. కుటుంబ సభ్యులతో సంతృప్తిగా ఉంటారు.

**వైశాఖం:** అన్ని రంగాల్లో విజయం లభిస్తుంది. అందరితో స్నేహపూర్వకంగా మెలగుతారు. ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. పట్టుదలతో పనులు పూర్తిచేస్తారు. శుభకార్యాల్లో పాలుపంచుకుంటారు.

**జ్యేష్ఠం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. నియమాలకు లోబడి కార్యాలు నెరవేరుస్తారు. సంఘంలో కీర్తిప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

**ఆషాఢం:** అన్ని విషయాల్లో పట్టుదలతో వ్యవహరిస్తారు. అత్యవసర పనులకు ప్రాధాన్యమిస్తారు. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరిస్తారు. విద్యార్థులకు అనుకూల సమయం. ప్రజాప్రతినిధులు సత్ఫలితాలు సాధిస్తారు.

**అధిక-నిజ శ్రావణం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. వివాదాలకు దూరంగా ఉంటారు. విద్యార్థులు ఏకాగ్రతతో విజయం సాధిస్తారు.

**భాద్రపదం:** ఆటంకాలను అధిగమించి అన్నిటా విజయం సాధిస్తారు. ఇంట్లో వాతావరణం సంతృప్తికరంగా ఉంటుంది. పిల్లల చదువుల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ఆశ్వయుజం:** నిర్ణయాలు జాగ్రత్తగా తీసుకుంటారు. కుటుంబ సౌఖ్యం ఉంది. అధికారుల మెప్పు లభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపార విషయాల్లో ఆచితూచి వ్యవహరించండి.

**కార్తికం:** ఈ నెల అనుకూలంగా ఉంటుంది. శుభకార్యాలు చేస్తారు. వ్యాపారంలో పురోభివృద్ధి సాధిస్తారు. కార్యసాఫల్యం ఉంది. కొత్త పనులు చేపడుతారు. వివాదాలకు దూరంగా ఉంటారు.

**మార్గశిరం:** వృత్తి, వ్యాపారాల్లో స్వల్ప ఆటంకాలు ఉన్నా, అంతిమంగా అనుకూల ఫలితాలు పొందుతారు. స్నేహితులు, బంధువులతో సత్సంబంధాలు పెరుగుతాయి. కుటుంబంతో సంతోషంగా ఉంటారు.

**పుష్యం:** శ్రమ అధికంగా ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. ఆదాయంలో ఒడుదొడుకులు ఎదురవ్వొచ్చు.

**మాఘం:** రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ప్రయాణాల మూలంగా ఖర్చులు పెరగవచ్చు. బంధువర్గంతో సఖ్యత పెరుగుతుంది. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. దైవసేవ చేసుకుంటారు.

**ఫాల్గుణం:** ఇంట్లో వాతావరణం సంతృప్తికరంగా ఉంటుంది. ప్రారంభించిన పనులు ధైర్యంగా పూర్తిచేస్తారు. వ్యాపార ఒప్పందాల్లో ఏమరుపాటు తగదు. విద్యార్థులు ఏకాగ్రతతో విజయం సాధిస్తారు.

* గురువు, శని, రాహు, కేతు గ్రహాల ప్రీత్యర్థం జప, క్షీర తర్పణ, హోమ, దానాదులు చేయండి. ఆంజనేయస్వామి ఆరాధన వల్ల శని అనుగ్రహం పొందవచ్చు. శక్తిమేరకు బీదసాదలకు దానధర్మాలు చేయండి. శివారాధన వల్ల గురువు అనుగ్రహం సిద్ధిస్తుంది.